


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 28 మార్చి 2025 | 13 పేజీలు

## సెర్ప్ లక్ష్యాల సాధనకు

# కట్టుదిట్టమైన చర్యలు



- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్
- పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు
- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్య దర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచా యతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాలపై సెర్ఫ్ సీఈఓ డి. దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ జిల్లా (మిగతా 2లో)

## అధికారుల సమన్వయంతో

# మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం
- హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అన్ని శాఖల అధికారుల సమన్వయంతో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని గురువారం కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే సమక్షంలో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.జిల్లాలో గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, (మిగతా 2లో)



## వేములవాడ అభివృద్ధికి

# నిధుల కేటాయింపు చేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సూర్య, వేములవాడ:**

వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రభుత్వ కార్యాల యాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేములవాడ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం అవసరం అని, ప్రజలకు ప్రభుత్వ సేవలు సమీపంలో అందుబాటులో ఉండేందుకు వీటికి నిధులు కేటాయించాలి అని కోరారు. వేములవాడలో పోలీస్ శాఖ బలోపే తానికి నిధులు కేటాయించాలని అన్నారు. వేములవాడ పట్టణంలో మోడల్ పోలీస్ స్టేషన్, డీఎస్పీ కార్యాలయ సముదాయం, ఇతర పోలీస్ స్టేషన్ల అధికారుల నివాస సముదాయాల నిర్మాణానికి (మిగతా 2లో)

## పెద్దపల్లిలో పోలీస్ బాస్

# అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ..



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా. పెద్దపల్లి పట్టణంలో బుధ వారం అర్ధరాత్రి పోలీస్ బాస్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పెద్దపల్లి పోలీసులు బుధవారం రాత్రి నిర్వహించిన కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం లో స్థానిక పోలీసులతో కలిసి సిపి తనిఖీలు చేశారు. ఎల్లమ్మ చెరువు కట్ట ప్రాంతం, సాగర్ రోడ్డు, మున్సిపల్ కాంప్లెక్స్ ఏరియా ప్రాంతాలతో పాటు పలు ఏటీఎం సెంటర్లను తనిఖీ చేశారు.అర్ధరాత్రి సమయంలో బయట తిరుగుతున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్ధరాత్రి అనవసరంగా బయటకు తిరగకూడదు అని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద డ్రోన్ కెమెరాను ఎగరవేసి చుట్టూ ప్రాంతాలను పరిశీలిం చారు. పట్టణంలోని పలు ఏటీఎం సెంటర్లను తనిఖీ చేసి అలారం, సీసీ కెమెరాల పనితీరును పరిశీలి ంచారు. నిత్యం అప్రమత్తంగా ఉండాలంటూ ఏటీఎం సెంటర్లలో విధులు నిర్వహించే సెక్యూరిటీ గార్డు లకు సూచించారు. ఏటీఎం సెంటర్లలో భద్రత చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.గస్తీ పెట్రోలింగ్ చేస్తూ గంజాయి, మద్యం సేవించి అర్ధరాత్రి రోడ్లపై సంచరించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలోని మద్యం దుకాణాలు,వాణిజ్య సంస్థలు పాటిస్తున్న సమయ పాలనను (మిగతా 2లో)



# కొండగట్టు ఘాట్ రోడ్డులో ప్రమాదం



- ఒకరికి గాయాలు
- మరొకరు చికిత్స పొందుతూమృతి

**సూర్య మల్యాల**

మల్యాల మండలం కొండగట్టు ఘాట్ రోడ్డులో ప్రమాదం చోటు చేసుకుంది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడి పేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన (మిగతా 2లో)

# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గతంలో కరీంనగర్ జిల్లాలో 49 ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ లో సుమారు 150 కేంద్రాల వరకు పెంచనున్నామని అన్నారు. యూడిఐడి కార్డుల మంజూరు ప్రక్రియలో భాగంగా దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దివ్యాంగులకు ఇదివరకే సమావేశం నిర్వహించి యు డి ఐ డి కార్డులపై అవగాహన కల్పించామని చెప్పారు. ఆప్తమాలజీ, ఈ.ఎన్.టి టెక్నీషియన్ల కోసం ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

(మొదటి పేజీ తరువాయి)

సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాతోపాటు డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలన కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పని చేయాలని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్మూలనకు కమిటీలను కొనసాగిస్తూ, విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన, డిబేట్, పోటీలు నిర్వహించాలని తెలిపారు.. నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడారు. అన్ని శాఖల సమన్వయంతో తాము ముందుకు వెళ్లి గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు సమ్మయ్య, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఏఓ అఫ్జల్ బేగం, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష,తదితరులు పాల్గొన్నారు.

## గునుకుల కొండాపూర్‌లో పర్మినెంట్ రేషన్ డీలర్‌ను నియమించాలి

- బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు న్యాపట్ల శంకర్ గౌడ్

సూర్య గన్నేరువరం



గన్నేరువరం-గునుకుల కొండాపూర్ లో పర్మినెంట్ రేషన్ డీలర్ ను నియమించాలని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు న్యాలపట్ల శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం గునుకుల కొండాపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ సంవత్సరాలు గడిచిన పర్మినెంట్ రేషన్ డీలర్‌ను నియమించకపోవడం బాధాకరమని అన్నారు. ప్రక్క గ్రామాల రేషన్ డీలర్లను ఇచార్జిగా నియమించి రేషన్ సరుకులు ఇస్తున్నారని అన్నారు. గునుకుల కొండాపూర్ గ్రామంలో వైట్ రేషన్ కార్డుల సంఖ్య ఎక్కువగా ఉందని ఇద్దరు పర్మనెంట్ రేషన్ డీలర్లను నియమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న పాలకులు పట్టించుకోక పోవడం బాధాకరమని అన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సుమారు 200 లీటర్ల బెల్లం పానకం, 5 లీటర్ల నాటుసారా ని ధ్వంసం చేశారు. గుడుంబా తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పిడి యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై సాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేందర్, శ్రీను, శ్యామ్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## పేలుతున్నాయి...ప్రాణాలు పోయేతట్టున్నాయి

- ఓసీపీ-2 భూనిర్వాసితుల ఆవేదన...

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా ఓసీపీ-2 విస్తరణలో భాగంగా చేపడుతున్న పేలుళ్లతో మా ప్రాణాలు పోయినా పట్టించుకోరా అంటూ రాజాపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థలో గురువారం చేపట్టిన బ్లాస్టింగ్ తో ఓసీపీ-2 క్వారీ పక్కనే ఉన్న రాజాపూర్ గ్రామంలో సిద్ధం కొమురయ్య ఇంటి వద్ద, ఇతర ఇళ్ల మధ్య మట్టి పెళ్లలు పడ్డాయి. దీంతో కోపోద్రిక్తులైన గ్రామస్తులు మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. అధిక మోతాదు, గ్రామానికి అతి సమీపంలో పేలుళ్లు నిర్వహిస్తుండడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాస్టింగుల వల్ల ఇళ్లకు పగుళ్ళు, దుమ్ము ధూళితో అనారోగ్యానికి గురి అవుతున్న పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తమకు న్యాయం జరిగే వరకు ధర్నా విరమించేది లేదని తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, సింగరేణి గ్రామస్తులతో మాట్లాడి ధర్నా ను విరమింప చేశారు.

## పెద్దపల్లిలో పోలీస్ బాస్ అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,ఏసిపి గజ్జి కృష్ణ,సిఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎస్ఐ లు లక్ష్మణ్ రావు,మల్లేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండగట్టు ఘాట్ రోడ్డులో ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

శివరాత్రి లింగయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తిరిగి వెళుతున్న క్రమంలో ఘాట్ రోడ్డు లో డ్రైవర్ బేక్ వేయడంతోటాటా ఏసీ పై నుండి ఇద్దరు వ్యక్తులు కింద పడిపోవడంతో ఇద్దరికీ తీవ్రంగా గాయాలయ్యాయి టాటా ఏసి లో ఘాట్ రోడ్డు దిగుతున్న భక్తులు కుదింపులకు టాటా ఏసీ పై నుంచి కూర్చున్న ఇద్దరు వ్యక్తులు ప్రేమ్ చందు సాయి కృష్ణ కిందికి పడిపోవడంతో స్థానికులు వెంటనే వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు శివరాత్రి సాయి కృష్ణ చికిత్స పొందుతూ మృతి చెందాడు మరొకరు గాయాలతో చికిత్స పొందుతున్నారు శివరాత్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు

## వేములవాడ అభివృద్ధికి నిధుల కేటాయింపు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. అంతేకాక, మహిళా భద్రతను పెంపొంది చేందుకు వేముల వాడ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరం అని అన్నారు. అలాగే, వేములవాడ అర్బన్ మండలానికి పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని, రుద్రంగి మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, మరమ్మతులు చేపట్టాలని సూచించిన ఆయన, మోహన్ రావు పేట నుండి ఈదుల లింగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తంగ్డియాల నుండి పసునూరు మీదుగా కొత్త రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు రహదారుల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్ DRDOకు "స్త్రీనిధి"లో రాష్ట్ర స్థాయి అవార్డు

- అభినందించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

- స్త్రీనిధి కార్యక్రమ అమలులో కరీంనగర్ డిఆర్డిఓకు రాష్ట్రస్థాయి మూడవ అవార్డు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

స్త్రీనిధి 12 వ సర్వసభ్య సమావేశం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆడిటోరియం, గచ్చిబౌలి, హైదరాబాద్ లో జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాష్ట్ర స్థాయి మూడవ స్థానం అవార్డు ప్రదానం చేశారు.స్త్రీనిధిలో గత ఆర్థిక సంవత్సరంలో 115 శాతం రుణ పంపిణీ, 90 శాతం రికవరీ చేసినందుకు గాను DRDOకు అవార్డు వచ్చింది. మంత్రి సీతక్క చేతుల మీదుగా కరీంనగర్ జిల్లా అదనపు DRDOసునీత అవార్డు అందుకున్నారు.కరీంనగర్ DRDO అవార్డ్ అందుకోవడం పట్ల కలెక్టర్ పమేలా సత్పతి డిఆర్డిఓను, సిబ్బందిని అభినందించారు. పేద మహిళలకు స్త్రీనిధి ద్వారా మరిన్ని సేవలు అందించాలని అన్నారు. స్త్రీనిధి ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి పొందాలని అన్నారు. తద్వారా ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో DRDO శ్రీధర్, APD సునీత, స్త్రీనిధి RM SK మధార్, మెప్మా PD వేణు మాధవ్ పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి కోసం రాజీవ్ వికాస్ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ

## - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,పిసిసి కోఆర్డినేటర్ ఆవేజ్ ఖాన్,జిల్లా కోఆర్డినేటర్,తంగళ్ళపల్లి మండల ఇన్చార్జ్ చిలుక రమేష్ హాజరయ్యారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ నాయకులతో భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 2 తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర చేస్తామని తెలిపారు.అనంతరం సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం కావాలని చెప్పి అహింస మార్గంలో సమరం చేసిన వ్యక్తి బాపు అని, భారతదేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని,75 సంవత్సరాలు అనేక పార్టీలు దేశాన్ని పాలిస్తే సింహభాగం కాంగ్రెస్ పార్టీ పాలించింది అని,ఎవరు కూడా రాజ్యాంగాన్ని ముట్టుకునే



ప్రయత్నం చేయలేదు కానీ ఎవరికి రాని దురాలోచన బిజెపి కి వచ్చిందని,బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తుంది రాజ్యాంగం పట్ల కాంగ్రెస్ పార్టీకి గౌరవం ఉంది బిజెపి కుట్రలను పసిగట్టి భారత్ జోడో యాత్ర చేపట్టిన నాయకుడు రాహుల్ గాంధీ అని,ఆబ్‌కి బార్ 400 ఎంపీ స్థానాలు అని ఎన్నికల్లో పోటీ చేసిన బిజెపి పార్టీ రాజ్యాంగం మార్చే కుట్రలు చేసిందిని, రాజ్యాంగం రచించిన అంబేద్కర్ పై అనాలోచితంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా చివరికి దేశ ప్రజల ముందు తలవంచక తప్పలేదు అది రాజ్యాంగ గొప్పతనం అని, రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకులపై ఉందని,దేశ సమగ్రత సార్వభౌమాధికారాన్ని కాపాడడానికి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణాలు కోల్పోయారు. స్వయం ఉపాధి కోసం రాజీవ్ వికాస్ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, మాట ఇచ్చి మడమ తిప్పకుండా తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీ అని,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ఇనుప గోడలను విరగొట్టి ప్రజాపాలన అందిస్తున్నామని,మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని నిరూపించాడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన 6 గ్యారంటీలను అమలు చేసే దిశగా పనిచేస్తున్నామని, బీసీ కుల గణన చేసి అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ముఖ్యమంత్రి చేసిండు, ఎన్నో ఏళ్ల కళ ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేసినం, తీర్మానాన్ని పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్రంలో ఉన్న బిజెపి దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగమ్ గౌడ్, సిరిసిల్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,ఏఎంసీ డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



మండలంలోని రాజన్నపేట కృష్ణనాయక్ తండాకు చెందిన శివరాత్రి లింగం కుమారుడు శివరాత్రి సాయి కృష్ణ (17) తల్లి విజయతో కలసి గురువారం కొండగట్టుకు వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఆటోలో వస్తున్నారు. అందులో పరిమితికి మించి ప్రయాణిస్తుండడంతో సాయి కృష్ణ మరొకరు కలిసి టాప్‌పైన కూర్చున్నారు. ఘాట్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్ ఉండడంతో ఆటో సడన్ బ్రేక్ వేయడంతో టాప్‌పై నుండి ఆటో ముందు ఇద్దరు పడిపోవడంతో, ఆటో వెళ్లడంతో సాయి కృష్ణపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కళ్ళ ముందే కన్న కొడుకు విగత జీవిగా మారడంతో తల్లి దండ్రుల రోదనలు మిన్నంటాయి.

## బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ అమలు చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్**

**సూర్య, బోయినపల్లి**



మహిళా బీడీ కార్మికులకు 4వేల రూపాయలు పెన్షన్ అమలు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే సాధారణ మహిళలకు 2500 పెన్షన్ అమలు చేయాలని, 89 సిలిండర్ సబ్సిడీ వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ రూపకంగా ర్యాలీ చేపట్టము. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మూసం రమేష్, మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు జవాజీ విమల, జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ, జిల్లా నాయకులు రామంచా అశోక్, మహిళా బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావుపల్లె గ్రామంలో గొట్ల కొమురయ్య 25000, నగునూరి ఎల్లయ్య 25000, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.అర్హులైనా ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందిచడమే ప్రభుత్వ లక్ష్యం,పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో సహాయ పడుతుంది.సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ధ్యేయమని తెలిపిన నాయకులు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు టోనీలకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కదారి సునీల్ రెడ్డి, మండల నాయకులు మీరాల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కూతురి రాజు, ఎడ్ల ప్రేమ్ కుమార్, కొండవేని రవి, కాసర్ల లిజిపురెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సమావేశం

**సూర్య,ముస్తాబాద్**




ఏఐసీసీ, పీసీసీ, ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్‌లో జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ఇంచార్జ్ జగన్మోహన్ రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ.. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ పేరుతో ప్రతి గ్రామాల్లో పాదయాత్రలు చేపట్టి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి పదివేల రూపాయలు అందజేత

**సూర్య, బోయినపల్లి**

మండలం తడగొండ గ్రామంలో శ్రీ పోచమ్మ ఆలయ నూతన పునర్నిర్మానానికి మాజీ సర్పంచ్ కట్ట కనకమ్మ భర్త లచ్చయ్య కుమారుడు వినయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పదివేల రూపాయలు అందజేశారు. గ్రామ దేవత పోచమ్మ తల్లి ఆశీస్సులు వారి కుటుంబంలో ఉండాలని కోరుకున్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- తహసిల్దార్ మారుతి రెడ్డి**

**సూర్య, గంభీరావుపేట**



యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తహసిల్దార్ మారుతి రెడ్డి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, హార్వెస్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు. కోతలు ఒకేసారి కోయకుండా దఫాలుగా కొస్తే ముందుగా వచ్చిన ధాన్యం తరలించడానికి సులభంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఏపిఎం సుదర్శన్, ఏం ఎంపీ ఓ రాజేశ్వర్, ఐకెపి సీసీలు, వివోఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో బాధితులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన చిదుర రవీంద్రంకు రూ.60.000 అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాలవారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రాణాపాయస్థితిలో ఉన్న నీరుపేదలకు వైద్యానికి అయ్యేకర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహానిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కం బాబు, తిరుపతి, రాజేశం, లింగం నాయక్ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్లో పెట్టవద్దు

**- ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**





ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ ఆదేశించారు. ప్రజా భవన్ ప్రజావాణి దరఖాస్తులు, ఎన్ బీఎఫ్ఎస్ తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ మాట్లాడారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులు ఒకే అర్జీని పట్టుకొని పదే పదే రాకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన వారి సమస్యలు తప్పకుండా పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎన్‌బీఎఫ్ఎస్‌పై ప్రచారం చేయాలని, అర్హులందరికీ సహాయం అందేలా చూడాలని తెలిపారు. తహసీల్దార్లు, ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ పట్టణంలో రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన బ్రాంచ్ ను రీజినల్ మేనేజర్ రాజ నరేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు 931 బ్రాంచ్‌లు ఉన్నాయని దీంతో 932 కు చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు జగిత్యాల రీజినల్ మేనేజర్ రాజ నరేంద్ర,గూడెం బ్రాంచ్ మేనేజర్ వేణు, ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్,ముస్తాబద్ బ్రాంచ్ మేనేజర్ రవి వర్మ, క్యాషియర్ పరుశురాం తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 28 మార్చి 2025


# బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు పర్యటన

- చులకన భావంతో పిలిచే కులాల పేర్లను గౌరవప్రదంగా పిలిచేలా మారుస్తాం
- అభ్యంతరాలు, సూచనల మేరకు కులాల పేర్ల మార్పు
- బీసీ కులాల్లోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి
- బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సమాజంలో నేటికీ చులకన భావంతో పిలిచే కులాల పేర్లను గౌరవప్రదంగా పిలిచేలా వాటిని మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ స్పష్టం చేశారు. చులకన భావంతో కులాలను పిలవడం వల్ల ఆ కులస్తులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. వారి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీసీ కమిషన్ రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లాలో పర్యటించింది. తారక రామ నగర్‌లో వీర ముష్టి కమ్యూనిటీ భవనం, గాంధీ నగర్‌లో గల దొమ్మర సంఘ భవనంలో బీసీ కుల సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారి సఆమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని బీసీ కమిషన్ చైర్మన్ సూచించారు. అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్





మాట్లాడుతూ సమాజంలో ఇప్పటికీ కొన్ని కులాల పేర్లు చులకన భావంతో పిలిచేలాగా ఉన్నాయని, తిట్టు పదాలుగా వాడుతున్నారని ఆవేదన వ్యకం చేశారు. బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై ఇప్పటికే తెలంగాణ బీసీ కమిషన్ అభ్యంతరాలు కోరిందని తెలిపారు.ఈ నేపథ్యంలోనే సిరిసిల్ల, జగిత్యాలలో పర్యటిస్తున్నామని తెలిపారు. కులాల పేర్ల మార్పులపై ఎవరికైనా అభ్యంత రాలున్నా, ఇతర పర్యాయపదాలు ఉన్నా తెలియజేయాలని కోరుతూ నోటిఫికేషన్ జారీ చేశామని వెల్లడించారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన యువతీ యువకులు, రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**- వీర ముష్టి కులం పేరు మార్చాలి**

వీర ముష్టి అంటే పూర్వ కాలంలో యుద్ధ వీరులుగా వుండే వారని కాలక్రమేణా ముష్టి అనే పదం బిచ్చగాళ్ళు అడుక్కునే పర్యాయ పదంగా మారిందని వీరాముష్టి ప్రతినిధులు బీసీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. తమ కులాన్ని వీర భద్రియ కులంగా మార్చాలని విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. అలాగే తమకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**- గడ వంశీయులుగా మార్చాలి**

కులం సర్టిఫికెట్లో తమ కులం పేరును గడ వంశీయులుగా మార్చాలని దొమ్మరి కుల సంఘం ప్రతినిధులు బిసి కమిషన్ చైర్మన్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. కులం పేరు దొమ్మరి ఉండడం వల్ల తాము సమాజంలో అనేక ఇబ్బందులు పడుతు న్నామని చులకన భావంతో చూస్తున్నారని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో తమ పిల్లలు అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని బీసీ కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు. కులాలను అలా పిలవడం వల్ల ఎలాంటి ఆత్మ న్యూన్యత భావానికి గురీకావద్దని చులకన భావంతో ఉండవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి, బిసి సంక్షేమ జిల్లా అధికారి కల్పన, తహసిల్దార్ రామ్ మోహన్ పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ఒక యజ్ఞంలా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో రానున్న రబీ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియను ఒక యజ్ఞంల చిత్తశుద్ధిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో యాసంగి ధాన్యం సేకరణ పై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఒకేసారి కొనుగోలు కేంద్రాలకు తేకుండా వ్యవసాయ అధికారులు చూడాలన్నారు. దాన్యం కొనుగోలు



కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ధాన్యం కొనుగోలులో పారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి.హెచ్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలదే కీలకపాత్ర అన్నారు. పౌరసరఫరాల శాఖ సూచనల ప్రకారమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులు తెచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను నిర్ధారించాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జితేందర్ ప్రసాద్ జిల్లాలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు వివరాలను తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, సహకార, వ్యవసాయ, పౌరసంఫరాల శాఖ, రవాణా, లీగల్ మెట్రలజి అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధరాత్రి మాజీ సర్పంచుల అరెస్టులు ప్రభుత్వ, కక్ష సాధింపు చర్యలే

**సూర్య కోరుట్ల రూరల్**

గ్రామపంచాయతీలను గాలికి వదిలేసిన ప్రభు త్వం మాటిమాటికి మాజీ సర్పంచులను అరెస్టు చేస్తూ సర్పంచులను ప్రభుత్వం చిన్న చూపు చూడడం మాటమటకు ఎంతవరకు సమంజసమని తాజా మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికై నిదులు కొరకు నిలతీస్తే అరెస్టులు చేయడం సరైన రీతి కాదని బిల్లు రాక మేమంతా అప్పుల పాలయ్యామని, ప్రభుత్వం గద్దెనెక్కి 15 నెలలు గడిచిన



ఎప్పటి వరకు గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులను విడుదల చేయకుండా అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పుడల్లా ఆకస్మికంగా తీవ్రవా దుల్లాగ సర్పంచులను రాత్రిపూట అకస్మాత్తుగా అరెస్టు చేస్తూ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారని, కోరుట్ల మండల సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి వనదడుపుల అంజయ్య ఆరోపించారు. ఇకనుండి అయినా గ్రామంలో ఉన్న కనీస వసతులను సమ కూర్చే విధంగా గ్రామ కార్యదర్శి,మిగతా మండల అధి కారులతో సమీక్ష జరిపి కావలసిన నిధులను విడుదల చేసి గ్రామాలను స్వచ్ఛత, పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని అంజయ్య అన్నారు. మాజీ సర్పంచులు దారిశెట్టి రాజేష్, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెప్పాల నరసయ్య, శివరాత్రి రాజారెడ్డి, దుంపల రాజన్నరసయ్య అరెస్టు చేసి కుట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

**- మంత్రిని కోరిన ఎమ్మెల్యే ఎం.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల నియోజకవర్గం పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి వినతిపత్రం అందించారు. గురువారం హైదరాబాదులోని కార్యాలయంలో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే జగిత్యాల నియోజకవర్గ పరిధిలో దాదాపు 6వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటలను పండించారని మొక్కజొన్న పంట కొనుగోలులో రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ తర్వాత మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**సూర్య పెగడపల్లి**



గ్రామపంచాయతీ అభివృద్ధి పనులపై గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులతో (సబ్‌కి వికాస్ సబ్‌కి యోజన) సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాబోయే 25-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనులపై యాక్షన్ ప్లాన్ తయారుచేసి, పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ శంషేర్ ఆలీ, సూపర్వైజర్లు సుభద్ర,మహేశ్వరి పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు నదీమ్ హుస్సేన్, కార్యదర్శులు నిఖిల్ రెడ్డి, తిరుపతి నవీన్ కుమార్, మధు, రజిని, సిహెచ్ లావణ్య, శివప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## నేడు మహనీయుల జయంతుల నిర్వహణపై సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహనీయుల జయంతులు జిల్లాలో విజయవంతంగా నిర్వహించుటకు శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్‌లోని రూం నంబర్ 38లో అదనపు కలెక్టర్ బి ఎస్ లత ఆధ్వర్యంలో 3.30 గంటలకు వివిధ దళిత సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని షెడ్యూల్డ్ కులాల అబివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి, ఏప్రిల్ 14న డా. బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి దళిత సంఘాల ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బీడీ కార్మికుల కరువు భత్యం అమలు చేయాలి...

**- తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**సూర్య కోరుట్ల టౌన్**



బీడీ కార్మికులకు పెరిగిన కరువు బత్యం (వీడిఏ) ఏప్రిల్ నెల నుండి అమలు చేయాలని ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. గురువారం రోజున బీడి వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్,మెదక్ ఉమ్మడి జిల్లాలోని ఆరు లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. వినిమయ ధరల పెరుగుదల సూచిక ప్రకారం 14 పాయింట్లు పెరిగింది. ఒక పాయింటుకు పది పైసలు చొప్పున 10.40 పైసలు పెరుగుతుందని అన్నారు.దీని ప్రకారం వేయి బీడీలు చుట్టినందుకు మొత్తం 261.97 పైసలు ఏప్రిల్ నెల నుండి అమలు చేయాలని బీడీ యజమానులకు నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. అలాగే నెలసరి ఉద్యోగులకు చేకర్స్, ప్యాకర్స్‌కు పెరిగిన కరువు భత్యం చెల్లించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎండి మౌలానా, ఎండి ముక్కురం, కొక్కుల శాంత, చెన్న విశ్వనాథం, ఎన్నం రాధ, మునుగురి హనుమంతు, వెన్న మహేష్, అందే వంశీకృష్ణ, రాడాం అశోక్, భాగ్య, గంగు, పద్మ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 28 మార్చి 2025




# అబద్ధాలతో కాంగ్రెస్ పబ్బం గడుపుతుంది

## - బిజెపి మాజీ ఎమ్మెల్యే రామక్రిష్ణారెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజలకు,రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు ఆడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి మండిపడ్డారు.గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రుణమాఫీ అందక రైతులు రొడ్లెక్కి రాస్తారోకోలు చేస్తుంటే తాము రెండు లక్షల రుణమఫీ చేశామని అసత్యపు ప్రచారం చేయడం సిగ్గు చేటని అన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇక్కడి కాంగ్రెస్



ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 100% రుణమాఫీ చేశామని ప్రగల్బాలు పలుకుతున్నాడు తన సొంత ఊరిలో రుణమాఫీ పై సర్వే చేయడానికి సిద్ధమని సవాలు విసిరారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల పైన ఉన్న రైతులకు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను సత్వరమే ఆదుకోవాలని, చివరి ఆయకట్టు భూములకు నీరు అందించాలని కోరారు. రైతు సమస్యలపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ రైతు ఉద్యమాలకు పిలుపునిచ్చినట్లు గుజ్జుల తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ చెల్లింపుగడవు మరో నెల రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పర్శ సమ్మయ్య, కడారి అశోక్ రావు, జంగ చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, శాతరాజు రమేష్, మంథెన్ క్రిష్ణ, ఎండి ఫహీం, శ్రీనివాస్ గౌడ్, మౌటం నర్సింగం, స్వతంత్ర కుమార్, కొమిరిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి నిల్వలపై చర్యలేవి

## -బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్ రెడ్డి



**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అక్రమ మట్టి నిల్వలపై అధికారులు చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో రెండు ఏళ్ల క్రితం ఆరుగురు ఇటుకబట్టీల యజమానులు మైనింగ్ శాఖ నుండి అనుమతి పొందారు. దానికంటే ఎక్కువ మొత్తంలో మట్టి తవ్వకాలు జరిపి అవసరమయ్యే మట్టి తరలించి, మిగతా మట్టిని నిలువ ఉంచారు. గత నాలుగు రోజుల నుండి మట్టి తరలిస్తున్నారనే విషయం వెలుగులోకి రావడంతో రెవెన్యూ, మైనింగ్ అధికారులు, మళ్ళీ అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన నివేధిక ప్రకారం 70వేల మెట్రిక్ టన్నులకు గానూ లక్షా 65వేల 5వందల పది మెట్రిక్ టన్నుల మట్టిని తవ్వుకున్నారని పేర్కొన్నారు. దీనిపై ఒక్కో పరిశ్రమకి రూ.38లక్షల 56వేల 3వందల ఇరవై తొమ్మిది జరిమానా విధించారని వివ రించారు. జరిమానా చెల్లించకుండానే ఇటుక బట్టీల యాజమాన్యం మట్టిని తరలించడంపై సురేష్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమంగా తరలిస్తున్న మట్టి వాహనాలను వదిలిపెట్టాలని గిర్దావరు సిబ్బందిని ఆదేశిస్తున్న ఆడియో లీకయ్యింది. ఆడియో సంభాషణను సురేష్ రెడ్డి విలేకరుల ముందు ప్రదర్శిం చారు. ఎవరి అండ చూసుకొని గిర్దావరు వాహనాలను వదిలిపెట్టమని ఆదేశిస్తున్నారో తెలపాలన్నారు. గత ప్రభుత్వంలోని మాజీ ఎమ్మెల్యే అక్రమంగా ఇసుక, మట్టి దందా చేస్తూ రూ.కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాడని, తాను గెలిచిన వెంటనే జైలుకు పంపిస్తా అంటూ తొడగొట్టిన ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రజలకు ఏం సమాదానం చెబుతారని నిలదీశారు. అంతర్గాం మండలంలో ఇటీవల నిల్వ ఉంచిన మట్టికి తరలించాలంటే రాయల్టీ కట్టాలని చూపించిన అధికారులు ఇక్కడ వర్తించదా అని ప్రశ్నించారు.

# ఊషన్నపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు...

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఊషన్న పల్లిలో గురువారం పోచమ్మ బోనాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఉగాది పండుగను పురస్కరించుకొని నిర్వహించే పోచమ్మ బోనాలను ఈ ఏడాది గ్రామస్తులంతా ఏకమై అందరూ కలిసి పోచమ్మ తల్లి బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పోచమ్మ తల్లి బోనాలను నెత్తిన భూనీ శివసత్తుల పూనకాలతో, డప్పు చప్పులతో ఊరేగింపుగా తల్లి వద్దకు చేరి నైవేద్యం సమర్పించికున్నారు. తమ పిల్లా పాపలు చల్లగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ఆయురారోగ్యాలతో ఉండే విధంగా ఆశీర్వాదం ఇవ్వాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు.









## పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ 2024-25 విద్యా సంవత్సర దరఖాస్తు గడువు మే 31 వరకు పొడవించినట్లు జిల్లా ఇన్చార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ గురువారం తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సి, ఎస్టీ,బీసీ,ఈబీసీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్లో మే 31, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని కోరారు.

## బార్ అసోసియేషన్ మంథని అధ్యక్షునిగా కేవీఎల్ఎన్ హరిబాబు

**సూర్య మంథని**



బార్ అసోసియేషన్ మంథని అధ్యక్షులుగా కెవిఎల్ఎన్ హరిబాబు ఎన్నికయ్యారు. మంథని బార్ అసోసియేషన్కు గురువారం ఎన్నికల నిర్వహించగా, అధ్యక్షునిగా కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడిగా కేతిరెడ్డి రఘోత్తంరెడ్డి, జాయింట్ సెక్రెటరీగా విజయ్ కుమార్, కోశాధికారిగా రాచర్ల రాజేందర్, లైబ్రరీ సెక్రెటరీగా శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా ఆర్ల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సంతోష్, షబానాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పాపయ్య పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పట్ల పోరాడుతామని నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పేర్కొన్నారు.

## మాజీ సర్పంచ్ల అరెస్ట్

**సూర్య ధర్మారం**



సర్పంచుల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా ధర్మారం మండల సర్పంచులను గురువారం తెల్లవారుజామున ధర్మారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసారు. గ్రామాల అభివృద్ధి కోసం పనులు చేస్తే మాకు ఇచ్చే పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ముందస్తు అరెస్టు చేయడం అన్యాయం అని మాజీ సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులు చేసిన క్రీడ ప్రాంగణం బృహత్తర పల్లె ప్రకృతి వనం గ్రామ పంచాయతీ ఆఫీసు పల్లె దావకాన కరెంటు స్తంభాలు వైరింగ్ ఎస్ డి ఎఫ్ సీ ఆర్ ఆర్ సి సి రోడ్లు చేసిన బిల్లులు రావాలనీ వారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వినయ పూర్వకంగా డిమాండ్ చేస్తున్నామని మాజీ సర్పంచ్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో సాగంటి కొండయ్య, కొమటిరెడ్డి బుచ్చిరెడ్డి, జనగామ అంజయ్య, గంధం నారాయణ, సాయికుమార్లు ఉన్నారు.

## మిత్రుని కుటుంబానికి అండగా...

### - లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకొని అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన తమ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు 1994-95 సంవత్సర విద్యార్థులు. 30 సంవత్సరాల క్రితం అంతా కలిసి చదువుకున్నారు.తమ స్నేహితుల లో ఒకరైన ముత్యాల కనుకయ్య ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం పొందిన విషయం తెలుసుకొని 1994-95 పదవతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి మిత్రులు ఆ కుటుంబానికి అండగా నిలవాలని తలచి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి గురువారం అందజేశారు.అంతేకాక కనకయ్య చిన్న కుమారుడికి పదవతరగతి వరకు ఉచితంగా విద్యను అందించేందుకు పట్టణంలోని నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజ్ బాధ్యత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొంకురి శంకర్, తబ్రేజ్,రజినికాంత్ రెడ్డి, శ్రీధర్, శ్రీకాంత్, రాజేందర్ సింగ్, దయాకర్, ఇనుగంటి సంతోష్ రావు, సత్యం, మనోహర్, బజ్జూరి సురేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్ బాబును నిలదీసిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు

## - అమ్ముడుపోయిన వారికే పదవులు కేటాయిస్తున్నారని నిలదీత

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల ప్రిపరేషన్ మీటింగ్ ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షత వహించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కుమార్ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల ఒక్కొక్కరి పేర్లను పిలుస్తూ స్టేజి పైకి ఆహ్వానిస్తున్న తరుణంలో సీనియర్ కార్యకర్తలు అయిన వంగ రామకృష్ణ, ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలు కలుగజేసుకుని మాట్లాడుతూ మేము గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ




వెన్నంటే ఉండి ఎన్నో కేసులకు లోనై పార్టీ అభివృద్ధికి కృషి చేశామని, అయితే అమ్ముడు పోయిన వారినే పార్టీలోకి తిరిగి ఆహ్వానించడమే కాకుండా వారికే పదవులను కట్టబెట్టి మమ్మల్ని ఘోరంగా అవమానిస్తున్నారని ప్రణవ్ బాబు ను నిలదీశారు. వీరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లోకి జంప్ కావడం వారి దినచర్య అని, రేపు మరొక పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే ఆ పార్టీలోకి వెళ్లిపోతారని, అలాంటి వారికా మీరు పదవులను కట్టబెట్టి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని పెద్ద గొడవే చేశారు. అనంతరం ప్రణవ్ బాబు కలగజేసుకుని ఇరువురిని సముదాయించి అందరికీ పదవులు వస్తాయని, ఎవ్వరూ తొందర పడవద్దని, అందరికీ సమన్యాయం చేస్తానని మాట ఇవ్వడంతో గొడవ సద్దుమనిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్ది కుమార్, పత్తి కృష్ణా రెడ్డి, సారంగపాణి, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



# హాస్టల్‌లో నాణ్యమైన ఆహారం అందించాలి

## - అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హాస్టల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు.కరీంనగర్ రామ్ నగర్‌లోని ప్రభుత్వ గిరిజన పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహాన్ని అడిషనల్ కలెక్టర్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్లో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని, విద్యార్థుల వసతి గదులను తనిఖీ చేశారు.వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు



చేయాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం పోస్ట్ మెట్రిక్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. టీనేజీ దశలో చెడు వ్యసనాలకు గురికాకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు.భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ హాస్టల్ ను పక్కా భవనంలోకి మార్చాలని విద్యార్థులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్శనలో డిఆర్‌డీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిటిడిఓ జనార్దన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర విజయవంతం చేయాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్

**సూర్య గంగాధర**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనలో ప్రశ్నార్థకంగా మారిన రాజ్యాంగ పరిరక్షణ కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ అన్నారు. గంగాధరలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడాది కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని ప్రతి గడపను తడుతూ కాంగ్రెస్



పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ఏప్రిల్ నెల మొదటి వారంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొంటారని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు ఎస్సీ, బీసీ, మైనార్టీ మహిళ, ఎస్టి, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య, కొల్లిపాక స్వామి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దికొండ మధు, పెంచాల చందు, గరికంటి కరుణాకర్, బొద్దు మహేష్, ముచ్చ శంకరయ్య, దూలం వీరేశం గౌడ్, నాయకులు తాళ్ళ శ్రీనివాస్, రాచమల్ల భాస్కర్, గుజ్జుల బాపురెడ్డి, రేండ్ల శ్రీనివాస్, చిప్ప చక్రపాణి, గంగాధర సుదర్శన్, పోత్తూరి ప్రభాకర్, అంజయ్య, వేముల అంజి, ముద్దం నగేష్, ఆనంద్, సాయి గౌడ్, రాజేశం, మ్యాక వినోద్,కరీం, మంత్రి మహేందర్ ,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట వారసంత వేలం ఖరారు

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే తైబజార్ ఫీజులు వసూలు చేయుటకు గాను గురువారం వేలం నిర్వహించగా పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ 40,61,000 రూపాయలకు దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తైబజార్ ఫీజులు వసూలు చేయటకై పలు మండలాల నుండి 23 మంది డిడి తీసి వేలం పాటలో పాల్గొనగా, పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ వేలం పాటలో దక్కించుకున్నారని ఆయన తెలిపారు. గతంలో రెండు సార్లు వాయిదా పడ్డ అంగడివేలం ఖరారు కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజి రెడ్డి భాస్కర్,సదానందం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి సన్నాహక సమావేశాలు విజయవంతం చేయాలి

**సూర్య, వీణవంక**

వీణవంకలోని శ్రీ లక్ష్మి గణపతి గార్డెన్స్ లో నేడు ఉదయం 9 గంటలకు జరిగే జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం మండల స్థాయి సన్నాహక సమావేశాలను విజయవంతం చేయాలని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి కోరారు. ఈ సమావేశానికి ఇంచార్జిగా నిమమితులైన కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లు హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, బ్లాక్, పట్టణ, మండల, గ్రామశాఖ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, ఎన్ఎస్ యుఐ యూత్ కాంగ్రెస్ నాయకులు సకాలంలో హాజరుకాగలరు అని తెలిపారు.

## నాటక రచయిత పుల్లాచారికి సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, నంది అవార్డు గ్రహీత రావుల పుల్లచారిని హైదరాబాదులోని రవీంద్ర భారతిలో గురువారం ఘనంగా సత్కరించారు. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదు రవీంద్రభారతిలో తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రముఖ నాటక రచయితలను సన్మానించారు. కొన్ని సంవత్సరాలుగా నాటక రంగానికి సేవ చేస్తున్న రావుల పుల్ల చారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ అధ్యక్షులు బి.శివకుమార్ నాటక సమాజాల అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షుడు ఆకుల సదానందం, కార్యదర్శి శ్యాం ప్రసాద్, సోము అంజిరెడ్డి, ప్రొఫెసర్ డివిన్ మూర్తి, సూర్య వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీనియర్ పాత్రికేయుడి జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



16 సంవత్సరాల క్రితం పత్రికా రంగంలో జర్నలిస్టుగా అరంగ్రేటం చేసి నాటి నుండి నేటి వరకు పత్రికా రంగంలో తన విశేష సేవలు అందిస్తున్న వీణవంక మండల కేంద్రానికి చెందిన " సూర్య రిపోర్టర్ " మహమ్మద్ రజాక్ జన్మదిన వేడుకలు వీణవంక బస్టాండ్ వద్ద టీ టైమ్స్ లో ఘనంగా జరిగింది. ఈ జన్మదిన వేడుకలను తన తోటి స్నేహితులు కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. పత్రికా రంగంలో రజాక్ చేస్తున్న సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, ఆయన సేవలు కొనసాగుతూనే ఉంటూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో పత్రికా రంగానికి మరిన్ని సేవలు అందించాలని వారి స్నేహితులు కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ శ్రీనివాస్, ఓరెం మధు, సింగిరెడ్డి రాజిరెడ్డి, భాను చందర్, శ్యామ్, పున్నం, జగన్ రెడ్డి, వెంకన్న, ఇమ్రాన్, శివ, సన్ని, రేపాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగల అరెస్ట్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ లోని మంజునాథ జ్యూయలర్స్ లో వెండి ఆభరణాలు దొంగతనం చేసిన ఇద్దరిని గురువారం అరెస్టు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం ఇటీవల సూపర్ బజార్‌లోని మంజునాథ జ్యువెలర్స్‌లో ఆభరణాల కొనుగోలు పేరుతో గుర్తు తెలియని ఇద్దరు మహిళలు వెండి పాయలలు దొంగలించారు. వ్యాపారి ఫిర్యాదు మేరకు సీసీ పుటేజ్ ఆధారంగా నిందితురాళ్లను గుర్తించి వారి కోసం పోలీసులు గాలిస్తుండగా గురువారం హుజురాబాద్ బస్టాండ్‌లో వారిని పట్టుకున్నారని, వారి వద్ద నుండి దొంగిలించిన వెండి వస్తువులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. వ్యాపారస్తులు సీసీ కెమెరాలను తమ దుకాణాలలో అమర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్‌కె. యూనస్ అహ్మద్ అలీ, పోలీసులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్తపల్లి లోని స్పందన అనాధాశ్రమంలో



పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాకర్ గౌడ్ తనయుడు సిద్దాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ కోరిక మేరకు స్పందన అనాధాశ్రమంలో పీఎంకే ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్ కుమారుడు సిద్దాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపెల్లి స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, బందారి శ్రీనివాస్ యాదవ్, తాటిగంటి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిపై దృష్టి సారించాలి

## - కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

అధికారులు కరీంనగర్ నగర అభివృద్ధిపై దృష్టి సారించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్‌తో పాటు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో గురువారం ఈ సమావేశం జరిగింది. బడ్జెట్ ఆదాయ వ్యయాల అంచనా నివేదికలను కలెక్టర్ పరిశీలించారు. ఆదాయ మార్గాలకు, ఖర్చు తగ్గింపునకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి విభాగం వారీగా గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపు, ఖర్చు తదితర




అంశాలను పరిశీలించారు. అనంతరం పలు అంశాలపై మాట్లాడుతూ దుకాణదారులు, వ్యాపారస్తులందరూ మున్సిపల్ నుండి ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా తీసుకునేలా చూడాలని అన్నారు. నగరంలోని పలు జంక్షన్ల అభివృద్ధికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నగరంలో పచ్చదనం ఉండేలా మొక్కల పెంపకం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకటనలు, హోర్డింగ్‌ల ద్వారా వచ్చే ఆదాయంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు ముగుస్తున్నందున దరఖాస్తుదారులను అప్రమత్తం చేయాలని, ఫీజు చెల్లించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో నగరంలోని పలు హోటళ్ళు, ఆహార తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఆహార నాణ్యత పాటించని ఆహార తయారీ కేంద్రాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్లు స్వరూపారాణి, ఖాదర్ మోహినుద్దీన్, సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీలు వేణు, బషీర్, ఈఈలు యాదగిరి, సంజయ్ పాల్గొన్నారు.

# సాంప్రదాయ విద్యా మూలాలతో దేశం స్వయం సమ్మిళిత అభివృద్ధి

## - విశ్వశ్రీ డాక్టర్ వసంత కుమార్ వాసి

**సూర్య, హుజురాబాద్**

సర్వశక్తి సంపూర్ణ సమ్మిళిత దేశంగా భారత్‌ను ఆవిష్కరించడమే వికసిత్ భారత్ ప్రధాన ఉద్దేశం అని, సాంప్రదాయ విద్యా మూలాలతో దేశం స్వయం సమ్మిళిత అభివృద్ధి చెందుతుందని సాహితీవేత్త విశ్వశ్రీ డాక్టర్ వసంత కుమార్ వాసలి అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో వికసిత్ భారత్-2047, విద్యా విధానం, భారతీయ జ్ఞానపరంపర ఏకీకరణ-ఆవిష్కరణలు, వ్యవస్థాపకత అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతిభ, వివేకము, విచక్షణ, ఇతరులను గెలిపించడంలోనే సంతృప్తి జీవనం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు, విద్యాసంస్థలు ఎంటర్ ప్రెనూరల్ విద్యను ప్రోత్సహించినప్పుడే ఇది సాధ్యమవుతుందని సూచించారు. వేద విద్య, సామాజిక చైతన్య విద్య, విద్యార్థుల ఎంపిక విద్య, గురుకుల విద్య, ఆంగ్లేయ విద్య, నేటి ఆన్ లైన్ విద్య, ఇవన్నీ కూడా సంప్రదాయ విద్యావ్య వస్థ మూలాలను కొనసాగించినప్పుడే భారతదేశం స్వయం సమ్మిళిత అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని అన్నారు. ఇందు కోసం ఇలాంటి సదస్సుల్లో అర్థవంతమైన చర్చలు, విధానాల రూపకల్పనకు కావలసిన సాహిత్యాన్ని, సమాజానికి, పాలకులకు దిశా, నిర్దేశం చేయాలని అన్నారు. అనంతరం ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రాచీన విద్యా విధానంలో పేర్కొనబడిన ప్రముఖ ఆవిష్కరణలు, నేటి సమాజంలో వాటి ఆవశ్యకతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సదస్సు సంచికను, మా సామాజిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో, మాదక ద్రవ్యాల నియంత్రణ ధ్యేయంగా సంకలనం చేసిన దేగ కన్ను అనే కథా సంపుటిలను ఆవిష్కరించారు. ఈ కథల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సదస్సులో వెస్టన్ కేప్ విశ్వవిద్యాలయం సౌతాఫ్రికా, ప్రొఫెసర్ సింగమాని నైకర్, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నాగరాజులు ఆన్ లైన్ ద్వారా ఉపన్యసించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి సదస్సుకు హాజరైన పరిశోధకులు, అధ్యాపకులు, పరిశోధన పత్రాలను సమర్పించి చర్చా గోష్టి నిర్వహించారు. ఈ సదస్సులో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా దేవి, డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి, ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ కృష్ణమాచార్యులు, గాజోజు నాగభూషణం, వద్దాది రవికాంత్ శర్మ, అంబాల జనార్దన్, కళాశాల అధ్యాపకులు లింగారెడ్డి, మైపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రేణుక, ఝాన్సీ రాణి, స్వరూప రాణి, సుమలత, రమ, స్వప్న, పల్లవి, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.





# చివరి ఆయకట్టు రైతులకు నీరు అందించాలి

## - పోలాడి రామారావు

**సూర్య, వీణవంక**



ఎండల తీవ్రత దృష్ట్యా పంటలు ఎండి పోతున్న రైతులకు మరో మూడు వారాల పాటు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని, ఇందుకు నీటిపారుదల అధికారులు కెనాల్ వెంబడి నిరంతర పర్యవేక్షణ చేయాలని రైతు, ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ నాయకుడు పోలాడి రామారావు కోరారు. మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలోని కాకతీయ కాలువ పరిధిలోని డిబిఎం-4 నుండి డిబిఎం-9 ఉప కాలువల వెంట గురువారం రైతులతో కలిసి పోలాడి రామారావు పర్యటించి రైతుల పొలాలను పరిశీలించారు. కాలువల వెంట అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో చాలా మంది రైతుల పొలాలకు నీళ్ళు అందక పొట్ట దశలో ఉన్న పైరు ఎండి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని విచారం వ్యక్తం చేశారు. వీణవంక నుంచి జమ్మికుంట వరకు గల చివరి ఆయకట్టు రైతాంగానికి నీళ్ళు సరిగా అందడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారని తన పరిశీలనలో తేలిందని, అధికారులు తక్షణమే కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేయాలని, ఇందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని రామారావు డిమాండ్ చేశారు. మరో 3 వారాల పాటు రైతాంగానికి నీళ్ళు అందించి చివరి ఆయకట్టు రైతులు పంటలను కాపాడాలని పోలాడి రామారావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# మండల శిశు రక్షణ కమిటీ ఏర్పాటు

**సూర్య, ఇల్లందకుంట**



ప్రభుత్వం యొక్క దిశా నిర్దేశాలలో భాగంగా మండల స్థాయిలో మండల శిశు రక్షణ కమిటీ (ఎంసిపిసి)ని తాసిల్దార్ రాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీని జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ పరిరక్షణ) చట్టం 2015, మోడల్ రూల్స్ 2016 నిబంధనల ప్రకారం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కమిటీ లక్ష్యం మండల స్థాయిలో పిల్లల హక్కులను పరిరక్షించడం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యతిరేక చర్యలు, పిల్లలపై హింస, అణచివేత, అక్రమ దత్తత, విద్యా హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై కృషి చేయడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులుగా తహసిల్దార్ రాణి (అధ్యక్షులు), ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మండల అభివృద్ధి అధికారి, పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్, ఐసీడీఎస్ సూపర్వైజర్, వైద్య మరియు ఆరోగ్య విభాగ ప్రతినిధి, సమాజ సేవా సంస్థల ప్రతినిధులు, స్కూల్ హెడ్ మాస్టర్ లు మహిళా శిశు అభివృద్ధి శాఖ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ నియమితంగా సమావేశమై మండలంలోని పిల్లల సంరక్షణకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనుందని, ప్రజలు తమ గ్రామాల్లో పరిసర ప్రాంతాల్లో పిల్లల హక్కుల ఉల్లంఘన సంభవించినప్పుడు కమిటీని సంప్రదించి తమ ఫిర్యాదులు అందజేయవచ్చని తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, పోలీసు ప్రభుత్వ అధికారులు ఈ కమిటీ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో సహకరించాలని కోరుచున్నారు.

# బాలల పరిరక్షణ అందరి బాధ్యత

## - జిల్లా సంక్షేమ అధికారిక సబితా

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రూరల్ మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశం కరీంనగర్ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబితా పాల్గొని బాలల పరిరక్షణ అనేది అందరి బాధ్యత అని అన్నారు, ఎక్కడ అయితే మండలంలో పిల్లలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయో వాటి అన్నిటిని గుర్తించి అన్ని శాఖల వారు సమన్వయంతో పనిచేసి కరీంనగర్ రూరల్ మండలంలో బాలలకు సంబంధించిన సమస్యలన్నీ పరిష్కరించడానికి తోడ్పడాలన్నారు. పిల్లలకి ఏదైనా ఆపద ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నంబర్‌కు ఫోన్ చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే పిల్లల కోసం కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ ప్రత్యేక వాట్సాప్ నెంబర్ కూడా ఏర్పాటు చేశారు. ఆ నంబర్ 9490881098 ఈ నెంబర్ గురించి కూడా అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, ఎంపీడీవో సంపత్ ఎంపీవో జగన్ మోహన్, లేబర్ ఆఫీసర్ రఫీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, పోలీస్, వైద్య అధికారులు, డి సి పి యు సిబ్బంది స్వప్న, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా, కబ్రస్థాన్‌లను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా, కబ్రస్థాన్‌లను గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రంజాన్ ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు నమాజ్ చేసేందుకు వచ్చే ఈద్గా ప్రాంతాన్ని, రంజాన్ నమాజ్ అనంతరం పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లడానికి కబ్రస్థాన్‌లలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించడం జరిగిందన్నారు. ఈద్గా, కబ్రస్థాన్‌లలో ప్రహరీ గోడలకు, ఈద్గా ప్రదేశంలో రంగులు వేసి సర్వంగా సుందరంగా అలంకరించినట్లు ఆయన తెలిపారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ వెంటా శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# గంగాధర ప్రీమియర్ లీగ్ స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభం

**సూర్య, గంగాధర**



గంగాధరలో ఎల్ల రవి స్మారక క్రికెట్ పోటీలు గురువారం గంగాధరలో ఎల్ల అనిల్, అనూస్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్‌లో తొమ్మిది టీంలు పాల్గొనను న్నాయి. గెలుపొందిన టీంకు 20 వేల రూపాయలు రెండోవ బహుమతి 10వేలు, మూడోవ బహుమతి 5వేలు, నల్గొవ బహుమతి 5వేల రూపా యలు అందజేస్తారు. ఈకార్యక్రమంలో శ్రీహరి, బాచి, ఠాగూర్, రాజు, విక్రమ్, హరీష్, ప్రవీణ్, తిరుపతి, మహేష్, సాయి, బిట్టు.హర్ష రాజు క్రీడాకారులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ

**సూర్య, కరీంనగర్ టౌన్**



మేము సైతం యువసేన ఫౌండేషన్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో కూలీ పనిచేసుకునే గుడిసె ప్రాంతాల్లో నివసించే మహిళలకు పిల్లలకు శ్రీజ శేషుకుమార్ తనయుడు శ్రీయాన్ పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ, స్వీట్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

# పాస్టర్ మృతి పట్ల సంతాపం

**సూర్య, హుజురాబాద్**



ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి సమీపాన పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల గురువారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..పాస్టర్ ప్రవీణ్ది హత్య అయితే ప్రభుత్వం వెంటనే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొని, వారిని అరెస్టు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఉదయ్ కుమార్, నవీన్ కుమార్ ప్రకాష్, డేవిడ్, పాక సతీష్ భోగం దశరథం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలో పలువురు అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సర్వే డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న డిజిఎంలు ఆర్జీ-2 డివిజన్ లో పనిచేస్తున్న భూక్యా దేశాయి ని మందమర్రి కి, మందమర్రి డివిజన్ లో పనిచేస్తున్న ఉజ్జల్ బందోపాధ్యాయ్ ని ఆర్జీ-2 డివిజన్ కు, డిప్యూటీ సూపరింటెండెంట్ లు కార్పొరేట్ లో పనిచేస్తున్న కారి కమలాకర్ ను కార్పొరేట్ జీఎం కార్యాలయం కు, కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ లో పనిచేస్తున్న సొప్పరి రమేష్ కుమార్ ను సర్వే డిపార్ట్మెంట్ కు, సీనియర్ సర్వే ఆఫీసర్ లు ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న గుర్రాల రవీందర్ కుమార్ ను ఆర్జీ-2 డివిజన్ కు, ఆర్జీ-2 డివిజన్ లో పనిచేస్తున్న కె.ఫణీంద్ర ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ కు, సర్వే ఆఫీసర్ లు కొత్తగూడెం పివికె-5 ఇంక్లైన్ లో పనిచేస్తున్న మచ్చ ప్రదీప్ కుమార్ ను మణుగూరు కు, మణుగూరు లో పనిచేస్తున్న మొహమ్మద్ యాకుబ్ ను కొత్తగూడెం కు, మణుగూరు లో పనిచేస్తున్న సర్వర్ నబి మొహమ్మద్ ను పీకే ఓసీపీ కి, ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న పులి మహేందర్ ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కు, ఆర్జీ-1 డివిజన్ లో పనిచేస్తున్న తీర్థాల అశోక్ ను భూపాలపల్లి కి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. మైనింగ్ విభాగంలో పనిచేస్తున్న డిజిఎంలు ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ఉదయ్ హరిజన్ ను ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ కు, ఆర్జీ-1 డివిజన్ లో పనిచేస్తున్న డి.రమేష్ ను ఆర్జీ-3 డివిజన్ కు, సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్ ఎల్లందు లో పనిచేస్తున్న సౌరభ్ సుమన్ ను మణుగూరు కి, కార్పొరేట్ సేఫ్టీ లో పనిచేస్తున్న షైక్ మహమ్మద్ యూసుఫ్ ను కార్పొరేట్ స్టోర్స్ కి, అడిషనల్ మేనేజర్ లు ఆర్జీ-3 డివిజన్ లో పనిచేస్తున్న పేరాల శ్రీనివాస్ రావు ను ఎల్లందు కు, ఆర్జీ-2 డివిజన్ లో పనిచేస్తున్న శంభు నాథ్ పాండే ను మందమర్రి కి, ఎస్ఈ(ఎస్ఎంఎంసి) బెల్లంపల్లి ఏరియా లో పనిచేస్తున్న బాటలే రామరావు ను శ్రీరాంపూర్ కు, డివైఎస్ఈ(ఎస్ఎంఎంసి)లు ఆర్జీ-1 డివిజన్ లో పనిచేస్తున్న పి. జితేంద్ర కుమార్ ను మణుగూరు కు, మణుగూరు లో పనిచేస్తున్న మిట్టపల్లి శ్రీనివాస రావు ను శ్రీరాంపూర్ కు, సీనియర్ అండర్ మేనేజర్ అడ్రియాల లో పనిచేస్తున్న కరంకొండ యశ్వంత్ ను కొత్తగూడెం కు, అండర్ మేనేజర్ మణుగూరు లో పనిచేస్తున్న మొహమ్మద్ అక్రమ్ అలీ ఖాన్ ను ఆర్జీ-1 డివిజన్ కు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. మెడికల్ విభాగం లో మెడికల్ సూపరింటెండెంట్ మందమర్రి డివిజన్ ఆర్ కెపి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న డా.రత్నాకర్ కుసుమ ను కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి, డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో పనిచేస్తున్న డా.బంగారు శైలజ ను మందమర్రి డివిజన్ ఆర్ కెపి ఏరియా హాస్పిటల్ కు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ మందమర్రి డివిజన్ ఆర్ కెపి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న డా.ఎల్పూరి రాజు ను కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

# రాజీవ్ యువ వికాసం కోసం 5లోపు దరఖాస్తులు చేసుకోవాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం కోసం బీసీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి గురువారం తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసీ యువత ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు యువత మరిన్ని వివరాలకు గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఊషన్నపల్లి పాఠశాల పిల్లలకు ప్లేట్ల వితరణ

## -దాత ముష్కే కుమారస్వామిని అభినందించిన గ్రామస్తులు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**




కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పిల్లల స్వయం అభ్యసన కేంద్రం) లో గురువారం పాఠశాల పిల్లలకు శ్రీలక్ష్మి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపు యజమాని ముష్కే కుమారస్వామి 50 ప్లేట్లను ఏఓ నాగార్జున చేతుల మీదుగా పంపిణీ చేశారు. పిల్లలు మధ్యాహ్న భోజనం చేయడానికి ప్లేట్లు అవసరమని, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య వారి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన కుమార్ స్వామి పిల్లలకు ప్లేట్లు అందజేశారు. ఇంతకుముందు కుమారస్వామి పాఠశాల పిల్లలకు పరీక్ష అట్టలను అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కుమారస్వామి, ఏఓ నాగార్జునలను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్లసమ్మయ్య మాట్లాడుతూ దాతల సహకారంతో పిల్లలకు కావలసిన సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని, పాఠశాలను అందంగా, ఆకర్షణీయంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. ఎఫ్ఎల్ఎన్ ద్వారా కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడమే కాకుండా మెరికల్లాంటి పిల్లల్ని తయారు చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరినీ ఊషన్నపల్లి పాఠశాలలోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో ఏఓ నాగార్జున, హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, దాత ముస్కె కుమారస్వామి, టీచర్లు అమృత సురేష్ కుమార్, శ్రీవాణి, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# నవోదయ విద్యార్థికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థి విక్రమ్ ఆదిత్యను రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలోని ఎస్ పి వి పాఠశాలలో గురువారం సన్మానిం చారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు చంద్రుపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి చెల్లించిన ఐదో తరగతి విద్యా సంవత్సరం ఫీజును తిరిగి చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. మచ్చుపేట గ్రామానికి చెందిన ఈర్ల విక్రమ్ ఆదిత్య బేగంపేట గ్రామంలోని ఎస్పివి పాఠశాలలో చదువుతుండగా నవోదయ అర్హత పరీక్షలో అర్హత సాధించినందుకు గాను బేగంపేట మచ్చుపేట గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడిన గ్రామస్తులు సాయి ప్రగతి కరస్పాండెంట్ ముత్తే చంద్రమౌళి సేవలను గుర్తు చేసుకుంటూ ఎస్పీవి పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశనపల్లి తాజా మాజీ సర్పంచ్ నూనె కుమార్, బేగంపేట నాయకులు దాసరి శివ, ఇల్లందుల సంజీవ్, రుద్రవేణ మల్లేష్, మచ్చుపేట నాయకులు తాళ్లపెల్లి కుమార్, గోవిందుల ఆనంద్, దుండే రాజేందర్, బక్కతట్ల కుమార్, పులిపాక రమేష్ లు పాల్గొన్నారు.

# దాహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఇదులాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న యాలాల సురేష్ గురువారము అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని మండల పంచాయతీ అధికారి బేరి కిరణ్ గ్రామ ప్రత్యేక అధికారి ఎం కార్నెల్, పంచాయతీ కార్యదర్శి రాజు తో పాటు ఇతర పంచాయతీ కార్యదర్శులు వివిధ గ్రామాల మల్టీపర్పస్ వర్కర్లు పరామర్శించి గ్రామపంచాయతీ కార్యాలయం తరపున దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు అందజేశారు.

# రాయితీపై వ్యవసాయ పనిముట్లు

## - మండల వ్యవసాయ అధికారి నాగార్జున

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మహిళా రైతులం దరకి వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా SMAM పథకం ద్వారా రాయితీపై మహిళా రైతులకు ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజే యనున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ మండల వ్యవసాయ అధికారి నాగార్జున తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయితీపై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు చేసుకునే మహిళా రైతులపై వ్యవసాయ భూమి ఉండాలని, అదేవిధంగా ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పేపర్లు మహిళా రైతుల పేరు పైనే ఉండాలన్నారు. రాయితీపై ప్రభుత్వం అందించే అందుబాటులో వ్యవసాయ ఉన్న పనిముట్లు బ్యాటరీ స్ప్రేయర్స్ - 7,పవర్ స్ప్రేయర్స్ -7, రోటోవాటర్స్ -3, కల్టివేటర్/డిస్క్ హారో-3,డ్రోన్ 1(పెద్దపల్లి నియోజక వర్గం మొత్తానికి ఒకటి),సీడ్ కమ్ ఫెర్టి డ్రిల్ -1,ట్రాక్టర్ (పెద్దపల్లి నియోజక వర్గం మొత్తానికి 1)బండ్ ఫార్మర్ (బోదె నాగలి)-2, ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకునే మహిళ రైతులు జతపరచవలసిన పత్రాలు దరఖాస్తు పత్రము, భూమి పాసుబుక్,ఆధార్, డ్రాక్టర్ రిజిస్ట్రేషన్ పేపర్లు,(ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు) ఆసక్తిగల మహిళా రైతులు ఈనెల 29 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని మండల మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగార్జున కోరారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి అండగా నిలబడతాం

## -రేండ్ల శారద కుమారస్వామి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి మహిళా స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందాలని వారి ఆర్థిక అభివృద్ధికి అండగా నిలబడు తామని రేండ్ల శారద కుమార స్వామి తెలిపారు. గురువారం ఆర్ ఎస్ కె ఆపన్నహస్తం ద్వారా నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ తరగతులను పరిశీలించారు. రేండ్ల శారద కుమారస్వామి దంపతులు తమ స్వంత ఖర్చులతో మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల కొరకు ఎన్ ఏసి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి మహిళ తమ సొంత కాళ్లతో నిలదొక్కుకుని ఆర్థిక చేయూతను పొందాలని అన్నారు. ఎవరిపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పొంది వారి కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా వారి వెంట ఉంటామని నిత్యం మీకు అండగా నిలుస్తామని ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీకు తోడుగా నిలుస్తామన్నారు. ఎన్ ఎసి ఆధ్వర్యంలో మొత్తం 300 మందికి శిక్షణ నిర్వహించగా గురువారం రెండో బ్యాచ్ 30 మందికి పరీక్ష నిర్వహించారు. అనంతరం వీరికి సర్టిఫికెట్స్ ను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.

# గీతా కార్మికుడికి గాయాలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్ .**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి శంకర్ గౌడ్ అనే గీతా కార్మికుడికి గాయాలైనట్లు గ్రామ మాజీ సర్పంచ్ బుర్ర మంగా సదానందం గౌడ్ తెలిపారు. బుధవారం సాయంత్రం శంకర్ గౌడ్ రోజువారి లాగా యధావిధిగా తాటి చెట్టు పై నుండి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు పడిపోయాడు. శంకర్ గౌడ్ కు ఎడమ కాలుకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాల పాలైన శంకర్ గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ బుర్ర మంగా సదానందం గౌడ్ గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి నరసయ్య గౌడ్ కోరారు.

# అనారోగ్యంతో మల్టీపర్పస్ వర్కర్ మృతి

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇదులాపూర్ గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా పని చేస్తున్న యాలాల సురేష్ (35) అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సురేష్ గత కొంతకాలంగా గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నాడు . దాతలు స్పందించి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు మృతునికి భార్య స్రవంతి ముగ్గురు పిల్లలు శ్రీశ్విత, మహిమాన్విత్, హార్దిక్ ఉన్నారు.

# మాజీ సర్పంచ్ లను ముందస్తు అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

మాజీ సర్పంచ్లు గతంలో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలని హైదరాబాద్ లో నిరసన చేస్తారనే సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున మాజీ సర్పంచులను రామగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సర్పంచ్ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గ మంత్రి శ్రీధర్ బాబు ఇలాకలో గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మౌలిక వసతులు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి గత 15 నెలలుగా వివిధ రూపాల్లో మా యొక్క ఆర్థిక ఇబ్బందులను




తెలియజేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే మంత్రి శ్రీధర్ బాబు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శాసనసభలో సర్పంచుల పెండింగ్ బిల్స్ ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని అడిగారని, ఇప్పుడు ప్రభుత్వం మారి అధికారంలోకి రాగానే సర్పంచ్లను నిర్లక్ష్యంగా చూడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సర్పంచులు నానా ఇబ్బందులు పడి అప్పుచేసి గ్రామంలో అభివృద్ధి చేసారని, కొందరు సర్పంచులు అప్పులు కట్టలేక తీవ్ర మనోవేదనతో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మా పెండింగ్ బిల్లులు ఇవ్వండి అని అడిగినందుకు ఇవ్వకపోగా అక్రమంగా అరెస్టులు చేయడం సరైందని కాదన్నారు. ప్రభుత్వం స్పందించక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యపై తీవ్రంగా స్పందించాల్సిన అవసరం ఉందని, స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో గ్రామ గ్రామాన, ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఖరిని ప్రజలకు తెలియపరుస్తామని తెలిపారు. రామగిరి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు, రాజపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాశం ఓదెలు యాదవ్ ని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు.

# కార్మికులకు అందనంత దూరంలో ఈఎస్ఐ సేవలు - ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మికులు

**సూర్య, పాలకుర్తి.**

మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పిలవబడుతున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందనంత దూరంలో ఉంటున్నాయి. మండలంలోని బసంత నగర్ సిమెంట్ కర్మాగారంలో దాదాపు 800 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తుంటారు. అందరికీ ఈఎస్ఐ సేవలు అందించాల్సిన బాధ్యత పాలకుల పైన ఉన్నది. కానీ ఇక్కడ మాత్రం గత మూడేళ్ల నుంచి కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందని ద్రాక్షగా మారుతున్నాయి. బసంత్ నగర్ లో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ లో గత చాలా సంవత్సరాల నుండి డాక్టర్ లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడున్న డాక్టర్ పై చదువుల కోసం వెళ్లడంతో దాదాపు మూడు నాలుగు ఏళ్ల నుంచి డాక్టర్ కుర్చీ ఖాళీగా ఉంటుంది. కేవలం స్టాఫ్ నర్సులు ఫార్మసిస్ట్ ఇతర సిబ్బంది పర్యవేక్షణలోనే వైద్య సేవలు కార్మికులకు అందుతున్నాయి. భారీ సిమెంట్ పరిశ్రమలో కార్మికులు పనిచేస్తున్నారు. నిత్యం భారీ యంత్రాల మధ్య పని చేసే వీరికి ఈఎస్ఐ వైద్య సేవలు అనుక్షణం అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉన్నది కానీ డాక్టర్ లేకపోవడంతో అనుకోని పరిస్థితి ఎదురైతే కార్మికులకు సరైన సమయంలో వైద్య సేవలు అందే పరిస్థితులు లేవు. అంతేకాకుండా కార్మికుల కుటుంబాలు రిటైర్డ్ కార్మికులు తరచూ ఈఎస్ఐ డిస్పెన్సరీ వస్తుంటారు వీరందరి కూడా సేవలు నామమాత్రంగా మారిపోయాయి. సిమెంటు పరిశ్రమ కార్మికులే కాకుండా వసంత నగర్ ప్రాంతంలో ఈఎస్ఐ పరిధిలో కి వచ్చే సంస్థలు కూడా ఉన్నాయి వీరందరూ కూడా బసంత నగర్ ఈఎస్ఐ డిస్పెన్సరీ మీదనే ఆధార పడాల్సిన పరిస్థితి ఉన్నది. ఇక్కడ పనిచేసే టోల్గేట్ కార్మికులతో పాటు పలు సంస్థల ఉద్యోగస్తులు ఈఎస్ఐ సేవల మీద ఆధారపడి ఉన్నారు. ప్రస్తుతం ఉన్న డిస్పెన్సరీ కూడా చిన్నపాటి భవనంలో ఉండడంతో ఇబ్బందిక రంగా మారింది ఇక్కడ ఎలాంటి ల్యాబ్ ఫెసిలిటీ గాని ఎక్స్ రే ఫెసిలిటీ గాని మరి ఇతర పరీక్షలకు సంబంధించిన సదుపాయాలు కూడా లేవు. ఇబ్బంది కూర్చోవడానికి కూడా సరైన గదులు లేవు. మందులు నిల్వ చేయడానికి కూడా సరిపోయాన్ని ఏర్పాట్లు లేకపోవడంతో ఎక్కడబడితే అక్కడ మందులు పెట్టాల్సిన పరిస్థితి ఉన్నది. ఈ నేపథ్యంలోనే ఇటీవల సిమెంట్ పరిశ్రమ కు చెందిన కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక హరి నేతృత్వంలో కార్మికులు రామగుండం ఈఎస్ఐ బ్రాంచ్ మేనేజర్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. డాక్టర్ నియామకం లేకపోవడంతో కార్మికులు భయాం దోళనలో ఉన్నారని తక్షణం పూర్తిస్థాయిలో ఉండే వైద్యాధికారిని నియమించాలని వారు బ్రాంచ్ మేనేజర్ కు మెమోరాండం అందజేశారు. త్వరలోనే వరంగల్ వెళ్లి అక్కడున్న ఉన్నత అధికారులను కూడా కలిసి ఆలోచనలో ఉన్నామని యూనియన్ అధ్యక్షుడు



కౌశిక హరి ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్ ఇతర నాయకులు బత్తిని సతీష్ తదితరులు తెలిపారు. కార్మికులకు సరైన వైద్య సేవలు అందాల్సిందే యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి.బసంత నగర్ సిమెంట్ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులకు తో పాటు ఈ ప్రాంతంలో ఉన్న ఇతర కార్మికులు కు ఈ ఎస్ ఐ సేవలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని యూనియన్ అధ్యక్షుడు కౌశిక హరి పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి బసంత నగర్ ఈఎస్ఐ డిస్పెన్సరీ లో పూర్తిస్థాయిలో డాక్టర్ లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తక్షణం డాక్టర్ను ఏర్పాటు చేయాలని అలాగే ఒకపక్క భవనాన్ని కూడా ఏర్పాటు చేయాలని అత్యవసర వైద్య సేవల నిమిత్తం బెడ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. డాక్టర్ నియామం కొరకు తాము మరింత ఒత్తడి తీసుకొస్తామని ఈ సందర్భంగా కౌశిక హరి పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూముల సర్వే ప్రారంభం

**సూర్య, పాలకుర్తి.**



మండలంలోని ప్రభుత్వ భూముల సర్వేను గురువారం ప్రారంభిం చారు. తహసిల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు గ్రామాల వారిగా భూముల సర్వేను ప్రారంభించారు. మొదటిరోజు కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మారం క్రాస్ రోడ్, బోడ గుట్ట క్రషర్స్ ప్రాంతంలో సర్వే నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఈ సర్వేను చేపట్టినట్టు పేర్కొన్నారు. గ్రామాల వారీగా ప్రభుత్వ భూములను గుర్తించి ఆయా స్థలాలలో ఎలాంటి కబ్జాకు గురికాకుండా ఉండేందుకై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తాసిల్దార్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. అలాగే బసంత నగర్ ఎయిర్ స్ట్రిప్ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని తాసిల్దార్ వివరించారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం ఉంటుందని ఆమె అన్నారు

# అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరిత వ్యాఖ్యలు క్షమించరానిది

**సూర్య, సెంటినరీ కాలనీ**



డా.బి.ఆర్. అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించ రానివని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరే షన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన " జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక కార్యక్రమంలో వారు పాల్గొని మహాత్మా గాంధీ, డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని అమిత్ షా మరియు బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ ఎస్ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగ మార్పుపై చేస్తున్న కుట్రను ప్రజలకు తెలియజేయా లన్నారు. రాజ్యాంగ రక్షణే మా ప్రధాన లక్ష్యం అని అన్నారు. రాజ్యాంగం మరియు అంబేద్కర్ పై జరుగుతున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు, నాయకులు గ్రామ గ్రామానికి తిరిగి ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నవోదయ లో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ - సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో నడపబడుతున్న సాయి ప్రగతి విద్యానికేతన్ లో చదువుతున్న ఈర్ల విక్రమాదిత్య జాతీయ స్థాయి జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో అర్హత సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ హార్దిక శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన శ్రీను బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడప కృష్ణమూర్తి అక్క గడప రాజేశ్వరి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మృతి చెందిన రిపోర్టర్

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ తేజ రిపోర్టర్ రొయ్యల రాజు కుమార్ గత పది రోజుల క్రితం ఏదో క్రిమి సంహారక మందు త్రాగి ఆత్మహత్యాయత్నం చేయగా గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించి చికిత్స చేస్తున్నారు. చికిత్స పొందుతూ గురువారం రోజున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి ప్రగాఢ సంతాపం

**సూర్య మంథని**




యావత్ భారతదేశాన్ని కలిచివేసిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి మంథని నియోజకవర్గ పాస్టర్స్ అందరు వారి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మంథని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎం.సి.పి.ఎఫ్ ప్రెసిడెంట్ ఐతూ డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ దైవ కృపాకర్, జనరల్ సెక్రెటరీ అశోక్ కన్నూరి , జాయింట్ సెక్రెటరీ జోషి , కోశాధికారి జయరాజ్, కమిటీ మెంబర్స్ సిహెచ్ సుదర్శన్, మంథని నవీన్, జోసఫ్, పాస్టర్ ఫిలోమోను, ఈర్ల థామస్ మరియు గౌరవ అధ్యక్షులు ఎలీషా పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# గడప కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గడప కృష్ణమూర్తి అక్క గడప రాజేశ్వరి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, కమాన్ పూర్ మాజీ ఏ.ఎం.సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, పెంచికల్ పెట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, బీ.ఆర్.ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, ఎలబోయిన రాంమూర్తి, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని మసీదులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుందారపు సంతోష్ ,బూరుగు రాజు గౌడ్ , వంగా శ్యామ్ యాదవ్ లు ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముందుగా ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదం మీద ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా కలిసి మెలిసి ఉండాలని అన్నారు.

# ఆ కులస్తులకు ప్రత్యామ్నాయ పేర్లు ఇవ్వాలి

## - టీ బీసీ జేఏసీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బుడబుక్కల,పిచ్చకుంట్ల,దొమ్మరి , వీరభద్రీయ, వంశ రాజ్ కులాల వారు వారి కులాల మార్పు కోసం పెట్టుకున్న వినతిని ఆమోదించాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ను కోరారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గాంధీ నగర్ లో దొమ్మర కులస్తుల సంఘ భవనంలో బీసీ సంక్షేమ జిల్లా అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు ఆయా కులాల మార్పు ఆమోదించాలని టీబీసీ జేఏసీ తరపున వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్,తిరుమలగిరి సురేందర్,బాల లక్ష్మీ లను టీ బీసీ జేఏసీ తరపున ఘనంగా సన్మానించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ దొమ్మర కులస్తుల స్థితి గతులతోపాటు పిచ్చకుంట్ల, బుడబుక్కల,వంశ రాజ్ ,వీరభద్రీయ, దొమ్మర, కులాల వారు విద్యాలయాలు, ఉద్యోగ స్థలాల్లో ,కార్యాలయాల్లో పిలుచుకోవడానికి ఇబ్బందులు పడుతున్న దయనీయ పరిస్థితులను వివరిస్తూ వారి కులాల పేర్లు మార్చాలని తమ అసోసియేషన్ అభిప్రాయంను బీసీ కమిషన్ కు హరి ఆశోక్ కుమార్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోషియో,ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించడం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపు కులాన్ని బీసీ డి గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూపు కు మార్చాలని తగు స్థితిగతుల ను పేర్కొంటూ మరో వినతిపత్రం బీసీ కమిషన్ చైర్మన్ కు అందజేశారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం పట్ల హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతూ చట్టబద్ధతకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల నియోజకవర్గ బీసీ జేఏసీ అధ్యక్షుడు పుప్పాల నర్సింగరావు,జిల్లా మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ ధరఖాస్తుల గడువు పొడిగింపు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో చదువుతున్న బిసి, ఎస్సి,ఎస్టీ,ఓసి, మైనారిటీ విద్యార్థులు కాలేజీలో ఆన్ లైన్ స్కాలర్ షిప్ ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31చివరి తేదీ ఉండగా 2025 మే 31 వరకు గడువు పొడిగించినట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తు చేసుకునే విద్యార్థులు %ష్ట్రజూ:7/వశ్రీఖఅస్త్రుఖఖవజూఖం.ఎన్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు

## బీసీలలో అన్ని సామాజిక వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా పర్యటనకు బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ రెడ్డి కమిటీ సభ్యులు వచ్చిన సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ బండారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వారికి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ వారితో మాట్లాడుతూ బీసీలకు సామాజిక న్యాయంతో పాటు బీసీ లలో ఉన్న అట్టడుగు కులం కు కూడా రాజ్యాంగ ఫలాలు అందాలని కోరారు. బీసీ రిజర్వేషన్ వర్గీకరణ అనగా ఏ బి సి డి ఇ లలో పునర్ వర్గీకరణ జరుగుతేనే అది సాధ్యమైతుందని అన్నారు. సంఖ్యాబలం ఆధారంగా బీసీలలోని కొన్ని కులాలు మాత్రమే విద్యా, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో రాణిస్తున్నారని కావున అట్టడుగు స్థాయిలోని కులం కు కూడా రాజకీయ,సామాజిక, ఆర్థిక ఫలాలు అందాలి అంటే కచ్చితంగా బీసీలలోని గ్రూపులను తిరిగి పునర్విభజన చేయాలని అన్నారు. అలాగే బీసీ కుల గణన జరుగుతున్న సమయంలో జగిత్యాల జిల్లాలో వలస వెళ్లే వారి సంఖ్య అధిక మొత్తంలో ఉంటుందని వీరు గల్ఫ్ కు, బొంబాయి, భీమండి సోలాపూర్ తదితర ప్రాంతాలకు వలస వెళ్తారు కనుక ఇటువంటి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో అటువంటి కుటుంబాలను ఎన్ని ఉన్నాయో గుర్తించి వాటిపై ఒక ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, రాగిళ్ల నారాయణ, రాపర్తి రాజన్న, రాపర్తి మహేష్, వెన్న మహేష్, సిరిపురం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రునికి ఆర్థిక సాయం అందజేత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ కు చెందిన అబ్దుల్ రజాక్ పక్షవాతంతో ఆసుపత్రిలో చేరగా ఇతని బాల్య మిత్రులు గురువారం ఆర్థిక సాయం అందించారు.

పట్టణంలోని శారదా విద్యాలయానికి చెందిన 1992-93 ఎస్సెస్సి బ్యాచ్ మిత్రుల్లో కొందరు విదేశాల్లో, ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారు సకాలంలో స్పందించి రూ. 66000 ఆర్థిక సాయం గా అందజేశారు. ఆరోగ్యం సహకరించక కష్టాలలో ఉన్న తనకు ఆర్థిక సాయం చేసి ఆదుకున్న చిన్ననాటి మిత్రులకు అబ్దుల్ రజాక్ కృతజ్ఞతలు తెలిపాడు.

## సాయిబాబా దేవాలయం చైర్మన్ గా చిట్టుమల్ల కొండయ్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీవిజయ గణపతి సాయిబాబా దేవాలయ చైర్మన్ చిట్టుమల్ల కొండయ్య గురువారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టుమల్ల కొండయ్య మాట్లాడుతూ సాయిబాబా ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు, ప్రజల సహకారంతో కృషి చేస్తానని అన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ముదిరాజు సంఘ జిల్లా అధ్యక్షులకు ఘన సన్మానం

**సూర్య చందుర్తి**



నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజు సంఘం అధ్యక్షులు చోక్కల రాము, అలాగే మత్యపారిశ్రామిక సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం, కార్యవర్గ సభ్యులను చందుర్తి మండల కేంద్రంలోని మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు తుపాకుల రవి కార్యవర్గ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుచొక్కాల రాము మాట్లాడుతూ ముదిరాజు సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ముదిరాజుల సమస్యలను పరిష్కరించుటలో అందరి సహకారంతో కృషి చేస్తానని మండల అలాగే జిల్లా నాయకులతో కలిసి ముదిరాజులను బిసి ఏ లో చేర్చుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని ఈ సందర్భంగా తెలిపారు, మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన నిర్మాణం పూర్తికాక కొంత పని పెండింగ్లో ఉన్నందున భవన నిర్మాణం లో భాగంగా కొన్ని పనులు చేపట్టుటకు తమ వంతు సహాయంగా మండల కేంద్రానికి చెందిన ఎన్నారై మోతే రాములు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించగా ముదిరాజు సంఘ కార్యదర్శి బొజ్జ కనకయ్య పదివేల రూపాయలను భవన నిర్మాణానికి ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సంఘ ఉపాధ్యక్షులు పంబాల దేవరాజు, నరసయ్య,రేగుల పర్సరాములు, మర్రిపల్లి రమేష్, కంకణాల శేఖర్,సర్గు నరేష్, మండల కార్యవర్గ సభ్యులు అంబర్ శేఖర్, పిట్టల బాబు, వెంకటస్వామి, బొజ్జ కనకయ్య, తునికి నరసయ్య, లాల దేవయ్య, పంబాల శంకర్, పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు

**సూర్య, హుజురాబాద్**

చలో హైదరాబాదు పిలుపు నేపథ్యంలో గురువారం హుజరాబాద్ మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. అనంతరం సొంత పూచి కత్తుపై విడుదల చేశారు.



## చందయ్యపల్లెను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలి

### - కలెక్టర్ కు జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి విజ్ఞప్తి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



1995 లో గ్రామపంచాయతీగా ఏర్పాటు కాబడ్డ బుగ్గారం మండలం చందయ్యపల్లెను రెవెన్యూ గ్రామ%శీ%గా ఏర్పాటు చేయాలనీ జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అప్పుడు బుగ్గారం గ్రామ పంచాయతీ నుండి చందయ్యపల్లె వేరు చేయబడి కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పడిందని కిషన్ రెడ్డి తెలిపారు. గత ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకుపోగా రెవెన్యూ అధికారులకు చెప్పిన నేటికీ అధికారుల స్పందన లేదని కిషన్ రెడ్డి తెలిపారు. భూముల క్రయ, విక్రయాలు రైతులు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో వచ్చే ఆదాయంతో పాటు మైనింగ్, ఇసుక, రెవెన్యూ ఆదాయం పాత పంచాయతీకే వెళ్తుందని దాంతో ఆదాయం లేక చందయ్యపల్లె పంచాయతీ వెల వెల బోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా చందయ్యపల్లెలో రేషన్ షాపు లేదని ప్రజలు చిన్నపూర్ వెళ్లి రేషన్ సరుకులు తీసుకువస్తున్నారని దీనికోసం పలుమార్లు అధికారులకు విన్నవించిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలంలోని అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసిందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. చందయ్యపల్లెలో రేషన్ షాపు, పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడంతో పాటు రెవెన్యూ విలేజు గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## ఢిల్లీలో జరిగిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న నరేందర్ రెడ్డి

### - పార్టీని బూతు స్థాయి నుండి పటిష్టం చేయడానికి దిశా నిర్దేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఢిల్లీ లోని ఇందిరా భవన్ లో గురువారం రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే,కేసి వేణు గోపాల్ సమక్షంలో జరిగిన జిల్లా,నగర కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.దేశంలోని పదహారు రాష్ట్రాలలో గల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను ఆహ్వానించి పార్టీ బూతు స్థాయినుండి బలోపేతం చేయడానికి దిశా నిర్దేశం చేయడంతో పాటు జిల్లా అధ్యక్షుల యొక్క సమస్యలు అభిప్రాయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో జిల్లా అధ్యక్షులకు మరిన్ని బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు.అగ్ర నాయకులు మాట్లాడిన అనంతరం శిక్షకులు పలు అంశాలపై జిల్లా అధ్యక్షులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

## పేకాట స్థావరాలపై సీ సి ఏస్ పోలీసుల దాడి:

**సూర్య మేడిపల్లి**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అక్రమ సాంఘీక కార్య కలాపాల పై నిఘా పటిష్ఠం చేసి పక్కా సమాచారంతో సీ సి ఏస్ పోలీసులు గురువారం రోజు మండలం లోని కల్వకోట గ్రామ శివారులో 6గురు వ్యక్తులు పేకాట ఆడుతున్న స్థావరం పై దాడి చేసి వారి వద్దనుండి 32490/బిరూపాయల నగదు,6సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకొని అరెస్టు చేసి స్థానిక మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు సీ సీ ఏస్ ఎస్సై శ్రీనివాస్ తెలిపాడు.ఇట్టి దాడిలో ఎస్సై తో పాటు సీ సీ ఏస్ హెడ్ కానిస్టేబుల్ రమేష్,కానిస్టేబుల్ లు వినోద్,రమేష్ లు పాల్గొన్నారు.

## 29న కమాన్ పూర్ వారసంత వేలం

### - ఎంపీఓ కాటం భాస్కర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన 2025 -26వ సంవత్సరానికి గాను వారసంత వేలం వేస్తున్నట్లు ఎంపీఓ, మండల స్పెషల్ కాటం భాస్కర్, పంచాయతీ సెక్రటరీ కె.రాజ్ కుమార్ తెలిపారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ నెల 29వ తేదీన ఉదయం 12:00 గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున వేలం లో పాల్గొనే వారు షరతులు, నిబంధనలకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును. ఇట్టి కాంట్రాక్టు గడువు 12 నెలలు అనగా ( 01.04.2025 నుంచి 31.03.2026 వరకు) అమలులో ఉండును. వేలంనకు డిపాజిట్ వారసంత రూ.10000/- లను నగదు రూపంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

# కురుమ, గొల్ల వేరువేరు కులాలు, ఒకటి కాదు

## - ఏనుగుల శ్రీనివాస్, మండల కురుమ సంఘం అధ్యక్షులు చందుర్తి

సూర్య చందుర్తి



సాధారణ వాడుక భాషలో కురుమగొల్ల అనే పదం వాడతారు దీనివల్ల కురుమలు, గొల్లలు వేరువేరు కాదని ఒకే కులానికి చెందినవారని చాలామంది భావిస్తుంటారు. కానీ కురుమ కులం వేరు, గొల్ల కులం వేరు. కురుమ కులస్తులు బి సి (బి) కాగా గొల్లలు బి సి (డి) కేటగిరి కిందకి వస్తారు. అయితే ప్రభుత్వ రికార్డుల్లో బిసి–బి, బి సి–డి లుగా ఉన్నా నిత్య జీవితంలో మాత్రం కురుమ గొల్లలు ఒకటే అనే భావన ఉంది. దీనివల్ల కురుమ కులస్తులకు అన్యాయం జరుగుతుందని, ఈ రెండు కులాలను ఒకే కులంగా భావించడం వల్ల గొల్లలకే ఎక్కువ మేలు జరుగుతుందని కురుమలను పూర్తిగా విస్మరిస్తున్నారని దీనివల్ల కురుమ కులస్తులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడుతున్నారని గ్రహించిన కురుమ సంఘ నాయకులు, కురుమలు గొల్లలు ఒకటి కాదని రెండు వేరువేరు కులాలని తెలియజెప్పడానికి నడుం బిగించారు. దీనిలో భాగంగా జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో అలాగే ప్రతి మండల కేంద్రంలో ఆయా మండల తహసిల్దార్ కు గొల్ల కురుమలను వేరువేరుగా చూడాలని వినతిపత్రం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున చందుర్తి మండల కురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ నేతృత్వంలో కురుమ సంఘం నాయకులు మ్యాకల కొమురయ్య, ఏనుగుల కృష్ణ, ఏనుగుల శ్రీనివాస్, మ్యాకల పరుశరాములు, బోడపట్ల కుంటయ్య, ఏనుగుల పరుశరాములు, వర్షిత్ లు చందుర్తి తాసిల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా కురుమ సంఘం మండల అధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ, కురుమ కులస్తులు మరియు గొల్లలు(యాదవులు) ఒకటి కాదని, రెండు కులాలను వేరువేరుగా పరిగణించాలని అన్నారు. సాధారణ వాడుక భాషలో కురుమ గొల్లలు అనే పదం వాడినా, ఇవి రెండు ఒకే కులం కాదని బీసీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి వేరువేరు కులాల మాదిరిగానే గుల్ల కురుమలు కూడా వేరు వేరు అని, ఒకటి కాదని అన్నారు.

## పాఠశాల పూర్వ విద్యార్థి యువ శాస్త్ర వేత్తకు ఘన సన్మానం

సూర్య,రాయికల్



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలోనే నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివిన యువ శాస్త్ర వేత్త డాక్టర్ రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు.పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు లైఫ్ కెరియర్ బిల్డింగ్ విషయంలో తన మోటివేషనల్ స్పీచ్ తో విద్యార్థినీ విద్యార్థులందరిలో ఒక ప్రగాఢ స్ఫూర్తిని నింపారు.పి.హెచ్.డి.స్కాలర్‌గా స్వండివియతో పాటు, ఫిన్లాండ్‌తో పాటు ఇంకా కొన్ని దేశాల్లో ప్లాస్టిక్ రీసైక్లింగ్, క్యాన్సర్ రాకముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి,సక్సెస్ ఫుల్ గా రీసెర్చ్ కెరియర్‌ను కొనసాగిస్తుండగా, తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన జూనియర్ లెక్చరర్ పోస్ట్‌లో మంచి ర్యాంక్‌తో జూనియర్ లెక్చరర్‌గా సెలెక్ట్ అయి, ఇటీవలే నిర్మల్ పట్టణంలోని జూనియర్ కాలేజీ లో జాయిన్ అయ్యారు.పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పోటీ తత్వంతో హార్డ్ వర్క్ ద్వారా చదువుల్లో రాణిస్తూ, ముందున్న విశ్వశాంతి పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ రాజేందర్ ఏ విధంగా అయితే చంద్రయాన్–3 శాటిలైట్ ప్రాజెక్టులో ఒక సైంటిస్ట్‌గా తన కాంట్రిబ్యూషన్ అందించారో విద్యార్థినీ,విద్యార్థులైన మీరందరూ కూడా భవిష్యత్తులో వీరిలాగ సైంటిస్ట్ గా ఎదగాలని కోరినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్,ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, షారు, రజిత,సంజన,ఇందుజా,శృతి, శ్రీజ, మనీషా, అపర్ణ, మమత, ప్రత్యూష, రాజ్యలక్ష్మి, మమత,స్రవంతి,సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్లో పెట్టవద్దు

- ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సూర్య రాజన్న సిరిసిల్ల

ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ ఆదేశించారు. ప్రజా భవన్ ప్రజావాణి దరఖాస్తులు, ఎన్ బీఎఫ్ఎస్ తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజా భవన్ నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ మాట్లాడారు. ప్రజావాణి లో వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులు ఒకే అర్జీని పట్టుకొని పదే పదే రాకుండా చూడాలని ఆదేశించారు. అర్హులైన వారి సమస్యలు తప్పకుండా పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎన్‌బీఎఫ్ఎస్‌పై ప్రచారం చేయాలని, అర్హులందరికీ సహాయం అందేలా చూడాలని తెలిపారు. తహసీల్దార్లు, ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సింజెంటా కంపెనీ వారి ఆధ్వర్యంలో మామిడి రైతుల అవగాహన సదస్సు

సూర్య,రాయికల్



మండలం లోని రామాజీపేట గ్రామములో శ్రీ సాయి గణేష్ సీడ్స్ & పెస్టిసైడ్స్ వారి ఆధ్వర్యంలో సింజెంటా కంపెనీ ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ మృదుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు,నాలుగు సంవత్సరాలుగా మామిడి తోటలో ఆశించిన దిగుబడి రావడం లేదని దీనికి గాను కంపెనీ వారు జూన్, జూలై మాసాల నుండి చేయవలసిన పనులు,ఏ నెలలో ఎటువంటి పోషకాలు మొక్కకి అందించాలి,కొమ్మ కత్తిరింపులో చేయవల సిన మేళకువలు, పూత పిందె సమయములో వ్యాధి దశను ముందుగానే పసిగట్టి దానికి సంబంధించిన పిచికారి పనులు సరైన సమయం లోపల ఉండే విదముగ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. అలాగే సదరు రైతుల నుండి వివిధ రకాల సమస్యల గురించి అడిగి తెలుసు కోవడం జరిగింది. అలాగే వాటి రక్షణకై తగు చర్యలు తీసుకోవాలి అని ఆమెతెలిపారు.ఈ కార్యక్రమంలో డీలర్లు రాజావీర్,గంగాధర్ కంపెనీ ప్రతినిధులు టెరిటరీ మేనేజర్ అశోక్ మరియు ఎండిఓ నరేందర్, శ్రీనివాస్ మరియు రైతులు ప్రభాస్, రాజేశ్వరరావు, రాంరెడ్డి,అర్జున్, నరసయ్య, లింగారెడ్డి తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సూర్య, ఎల్లారెడ్డిపేట

మండలంలోని రాజన్నపేట కృష్ణనాయక్ తండాకు చెందిన శివరాత్రి లింగం కుమారుడు శివరాత్రి సాయి కృష్ణ (17) తల్లి విజయతో కలసి గురువారం కొండగట్టుకు వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఆటోలో వస్తు న్నారు. అందులో పరిమితికి మించి ప్రయాణిస్తుండడంతో సాయి కృష్ణ మరొకరు కలిసి టాప్‌పైన కూర్చున్నారు. ఘాట్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్ ఉండడంతో ఆటో సడన్ బ్రేక్ వేయడంతో టాప్‌పై నుండి ఆటో ముందు ఇద్దరు పడిపోవడంతో, ఆటో వెళ్లడంతో సాయి కృష్ణపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కళ్ళ ముందే కన్న కొడుకు విగత జీవిగా మారడంతో తల్లి దండ్రుల రోదనలు మిన్నంటాయి.

## బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెన్షన్ అమలు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్

సూర్య బోయినపల్లి

మహిళా బీడీ కార్మికులకు 4వేల రూపాయలు పెన్షన్ అమలు చేయాలని జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే సాధారణ మహిళలకు 2500 పెన్షన్ అమలు చేయాలని, 89 సిలిండర్ సబ్సిడీ వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ రూపకంగా ర్యాలీ చేపట్టము. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి ముశం రమేష్, మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు జవాజీ విమల, జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ, జిల్లా నాయకులు రామంచా అశోక్, మహిళా బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబనికి ఆర్థిక సాయం

సూర్య బోయినపల్లి



బోయినపల్లి గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సురకాని మల్లేశం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కుటుంబానికి 10000/–రూపాయలు, 25 కిలోల రైస్ బ్యాగ్ అందజేశారు. మల్లేశంకు భార్య, చిన్న పాప, బాబు ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు,టీ ఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు తూడి లచ్చన్నను కలిసిన తడగొండ గ్రామ యువకులు

సూర్య బోయినపల్లి



సామాజిక సేవకుడు తూడి లచ్చన్నను కలిసిన తడగొండ గ్రామ యువకులు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ టీఎల్ యువసేన ఆధ్వర్యం లో లచ్చన్న ఆపద ఉన్న ప్రతి ఒక్క నిరుపేదకు నేనున్న అని తన వంతు సహాయం చేస్తూ నియోజకవర్గం లోని గ్రామ గ్రామాన పేదల సేవకుడిలా ఆర్థిక సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు .తడగొండ యువకులు మర్యాద పూర్వకంగా లచ్చన్న ను కలిశారు. మాజీ ఉపసర్పంచ్, మాజీ మండల కో ఆప్షన్, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

## నారాయణ పాఠశాలలో ఫ్యామిలీ బ్లిస్

సూర్య సిరిసిల్ల టౌన్




సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఫ్యామిలీ బ్లిస్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్యామిలీ బ్లిస్‌ని జిఎం గోపాల్ రెడ్డి,డిజిఎం వెంకటరమణారెడ్డి ఆదేశాలు మేరకు పాఠశాల ప్రిన్సిపల్ జీమోల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి వారి గొప్పత నాన్ని వివరించారు.నారాయణ విద్యాసంస్థలు చదువుతోపాటు తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఏజీఎం చైతన్య రావు తెలిపారు.ఈ కార్యక్రమంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులందరికీ పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సత్యం రావు, కోఆర్డినేటర్స్ ప్రవీణ్,అకాడమిక్ డీన్ మహేష్,ఏవో రాజేశం,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరామర్శ..

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఎంద్రాల సుశీలరావు మంగళవారం అనారోగ్యం తో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మృతురాలి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఫ్యాక్స్ డైరెక్టర్ పురం రాజేశ్వర్ రావు, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజారాం, రాజేందర్, సుభాష్ కిషోర్ తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

సూర్య వీర్నపల్లి

వీర్నపల్లి మండల కేంద్రంలో బాధితులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన చిదుర రవీంద్రంకు రూ.60.000 అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాలవారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రాణాపాయస్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యేఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహనిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కం బాబు, తిరుపతి, రాజేశం, లింగం నాయక్ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.